ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :226 మంగళవారం జూన్ 9 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో

## అక్కడ దళారులను బ్రోకర్లను కలిస్తేనే పనులు పూర్తి అవుతాయి లేకుంటే అంతే సంగతులు




■ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖలో అవినీతి 'కోడ్' భాష : ?


-సామాన్యుడి రక్తం పీల్చుతున్న వసూళ్ల దందా :!

■ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయం నేడు అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారింది.:?

■సామాన్యుల నుండి డబ్బులు గుంజుతూ, ఇక్కడ ప్రతి పనికి ఒక రేటు అంటూ అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిపోయింది. :!

■ఈ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి చట్టాల కంటే 'కోడ్' భాష, 'సంఖ్యలు' మాత్రమే ముఖ్యం.:!

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా: ఫైల్‌కు పై కోడ్' పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందా, :?సామాన్యుడి నరనరాన డబ్బులు గుంజుతూ, ప్రజలను నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తున్నారు'కోడ్' భాషలో అవినీతికి అంకురార్పణ!ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో దరఖాస్తుదారుల పత్రాలను ముందుగా చూడరు, దానికి బదులుగా దరఖాస్తు వెనకాల ఉన్న సంఖ్యను మాత్రమే చూస్తారు:!. ఈ 'కోడ్' భాషలోనే కార్యాలయంలోని అధికారులు, బ్రోకర్లు మాట్లాడుకుంటారు :!.ప్రతి ఫైల్‌కు ఒక ప్రత్యేకమైన 'కోడ్' వేస్తారు. ఈ కోడ్ సంఖ్యను బట్టి ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. :!వారి భాషలో సరైన 'కోడ్' ఉంటేనే పని చకచకా పూర్తవుతుంది. 'కోడ్' తప్పు అయితే ఎన్ని రోజులు తిరిగినా, ఎంత మంది చెప్పినా పని పూర్తవదు.:? ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో ఒక 'కోడ్‌కు' ఉన్న విలువ మనుషులకు, వారి అవసరాలకు లేకపోవడం దారుణం.అక్కడ దళారులను, బ్రోకర్లను కలిసి అమ్యామ్యాలు మాట్లాడుకుని, 'కోడ్' వేస్తేనే ఇక్కడ కార్యాలయంలో పని పూర్తవుతోంది.:? ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా కూడా పని జరగదు. :!అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతోంది.:!అధికారుల కనుసన్నల్లోనేదళారుల వ్యవహారం: అధికారులు కళ్ళు మూసుకున్నారా? ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది.:! ఒక్కో పనికి ఒక్కో అధికారిని కలవాల్సి ఉంటుంది. :!సాక్షాత్తు కౌంటర్‌లోని అధికారి కూడా దరఖాస్తు వెనుక వైపు 'మీ బ్రోకర్ ఎవరు, అతని పేరు కోడ్ రూపంలో రాయమని' అడుగుతారు:!.ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే, దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు వెళ్ళిపోతుంది.;?కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే అవినీతికి పాల్పడితే, సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు?అందుకే జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయాలు అవినీతికి అడ్డాలుగా మారిపోయాయి.'వాహనదారులు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు నంబర్లు వంటి ఏ పనులు చేయించుకోవాలన్నా నేరుగా ఆర్టీఏ కార్యాలయంలోకి వెళితే పనులు కావడం లేదు:!డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి లైసెన్సులు లేకపోయినా, దళారుల వద్దకు పోయి వారు చెప్పిన 'ఫీజులు' చెల్లిస్తే పనులు అయిపోతాయి. ఈ తంతు మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పాతుకుపోయిన అక్రమ వసూళ్లు: అధికారులకు వాటాలు!ఖమ్మం జిల్లా సత్తుపల్లి అవినీతికి అలవాటుపడ్డ రవాణా శాఖ అధికారుల అక్రమ ఆదాయం రోజుకు కొన్ని లక్షల రూపాయలు పైమాటే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయ పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్కబెడుతున్న అధికారులు, వారి స్థాయిని బట్టి వాటాలు పంచుకుంటున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుండి అధికారి వరకు యథేచ్ఛగా సాగుతోందనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ, అధికారుల అక్రమ దందాపై శాఖాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగులు కొన్ని ఏళ్లుగా ఇక్కడే పని చేస్తూ పాతుకుపోయారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కూడా వీరే చెప్పింది ఫైనల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాస్‌లు కూడా కింది స్థాయి ఉద్యోగులతో చేతులు కలపడంతో ఈ రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది.:!







## ▶అడిగినంత ఇవ్వాల్సిందే! వాహనదారులపై అదనపు భారం !

రవాణా శాఖలో వాహనదారులకు లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ వంటి కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి.:! కానీ, ఏజెంట్ల ద్వారా వెళ్తేనే ఎలాంటి పనైనా వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది.:! అందు కోసం ఏజెంట్ అడిగినంత ముట్టజెప్పాల్సిందే. :?వీటికి తోడు వాహనాల ఫిట్‌నెస్‌లు, పేర్ల మార్పిడిలకు కూడా అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. ఓవర్ లోడ్‌తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి.:? కానీ, లారీ యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.:! జిల్లాలో ఉన్న కొంత మంది అధికారులకు, ప్రజాప్రతినిధులకు నెలవారీగా మామూళ్లు ముట్టజెప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.:!జిల్లా కలెక్టర్, అవినీతి నిరోధక శాఖ దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది!ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు ఖమ్మం జిల్లా సత్తుపల్లి రవాణా శాఖ అక్రమ వసూళ్ల పరంపరపై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి ప్రజలు కోరుతున్నారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న ఈ అవినీతి వ్యవస్థపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది:!వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మ కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :226 మంగళవారం జూన్ 9 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## అణ్వాయుధ శక్తి పెంపు...



- భారత్ చైనా నిల్వలు
- పాక్ సామర్థ్య విస్తరణ యత్నం
- ప్రపంచ భద్రతపై ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 8 (మనప్రజాప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధ పోటీ మరింత వేగం పుంజుకుంటున్నట్లు తాజా అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్ దేశాలు కొత్త తరహా అణ్వాయుధ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాయని నివేదిక పేర్కొంది. అదే సమయంలో బాలిస్టిక్ క్షిపణులకు అణు వార్‌హెడ్లను అమర్చే సామర్థ్యాన్ని కూడా ఈ రెండు దేశాలు మెరుగుపరుచుకున్నట్లు వెల్లడించింది. ప్రపంచ

2

## గాలివానతో విమానాలకు నష్టం




న్యూఢిల్లీ, జూన్ (మనప్రజాప్రతినిధి): పశ్చిమ బెంగాల్‌లోని బాలూర్‌ఘాట్ విమానాశ్రయం అభివృద్ధి, త్వరితగతిన కార్యకలాపాల ప్రారంభంపై కీలక చర్చలు జరిగాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపును కేంద్ర విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ కలిసి విమానాశ్రయానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విమానాశ్రయాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని రామ్ మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. బాలూర్‌ఘాట్ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభమైతే ఉత్తర బెంగాల్ ప్రాంతానికి వైమానిక అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ విమానాశ్రయం ప్రాంతీయ రవాణా రంగానికి కొత్త ఊపునివ్వనుంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు వ్యాపార, పర్యాటక రంగాల అభివృద్ధికి కూడా ఇది దోహదపడనుంది.సమావేశంలో ఉత్తర బెంగాల్ ప్రాంతంలో వైమానిక సేవల విస్తరణ అవసరంపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. విమానాశ్రయం ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో కొత్త పెట్టుబడులు కూడా ఆకర్షితమయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొత్త అభివృద్ధి మార్గాలను సృష్టించేందుకు కృషి చేస్తోందని రామ్ మోహన్ నాయుడు తెలిపారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రాంతీయ సమతుల అభివృద్ధి లక్ష్యంగా రవాణా రంగంలో భారీ పెట్టుబడులు పెట్టుతున్నట్లు పేర్కొన్నారు.విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా చిన్న, మధ్య తరహా పట్టణాలను జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని అధికారులు తెలిపారు. బాలూర్‌ఘాట్ విమానాశ్రయం కూడా అదే దిశగా కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తర బెంగాల్ ప్రాంత ప్రజలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభమయ్యే దిశగా అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. దీంతో బాలూర్‌ఘాట్ విమానాశ్రయం త్వరలోనే పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభించే అవకాశాలపై ఆశాభావం వ్యక్తమవుతోంది.

## తృణమూల్‌కు భారీ షాక్

- రాజ్యసభ సభ్యుడి రాజీనామా
- మమతాకు సన్నిహితుడి నిర్ణయం
- పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి



కోల్‌కతా, జూన్ 8 (మనప్రజాప్రతినిధి) : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రే తన సభ్యత్వానికి రాజీనామా చేయడంతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా వీడారు. తృణమూల్ కాంగ్రెస్‌లో దాదాపు పదిహేనేళ్లుగా కీలక పాత్ర పోషించిన ఆయన నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితులలో ఒకరిగా గుర్తింపు పొందిన సుఖేందు శేఖర్ రే సోమవారం పార్లమెంటుకు చేరుకుని తన రాజీనామా లేఖను సమర్పించారు. అనంతరం పార్టీని వీడుతున్నట్లు తెలియజేస్తూ మమతా బెనర్జీకి ప్రత్యేకంగా లేఖ పంపారు. తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను కూడా ఆయన వివరించారు. రాష్ట్ర పాలనలో అవినీతి పెరగడం, మహిళల భద్రత విషయంలో వైఫల్యాలు, విద్య, వైద్య రంగాల్లో వెనుకబాటుతనం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలు ఇటీవల ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని, అదే తన నిర్ణయానికి ప్రధాన కారణమని సుఖేందు పేర్కొన్నారు. బెంగాల్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ప్రజలు అభివృద్ధి కోసం అవకాశం కల్పించారని, ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ఎన్నికల ఫలితాల తర్వాత తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిస్థితులపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 294 స్థానాలకు గాను భారతీయ జనతా పార్టీ 207 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. దాదాపు పదిహేనేళ్లుగా కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ప్రజలు

2

## పోలీసు శాఖలో సమన్వయానికి కొత్త ఊపు...




- స్టాఫ్ అధికారుల సమావేశాల పునరుద్ధరణ
- సాంకేతిక పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి
- మహిళా పోలీసుల సంక్షేమంపై చర్చ
- డీజీపీ సి.వి. ఆనంద్

2

## విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం




- పాఠశాలలకు సర్వం సిద్ధం
- నాణ్యమైన సౌకర్యాలపై దృష్టి
- అధికారులకు మంత్రి ఆదేశాలు

2

## విశాఖ ప్రమాదంపై... ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి


- అధికారులతో అత్యవసర సమీక్ష
- బాధితులకు తక్షణ సాయం ఆదేశం
- అన్ని చర్యలు చేపట్టాలని సూచన



2

## బాలూర్‌ఘాట్ విమానాశ్రయానికి ఊతం

- అభివృద్ధిపై కీలక చర్చ
- త్వరలో సేవల ప్రారంభం
- బెంగాల్‌కు కొత్త అవకాశాలు



2

# అణ్వాయుధ శక్తి పెంపు....

మెదటి పేజీ తరువాయి

భద్రతా పరిస్థితుల నేపథ్యంలో ఈ పరిణామాలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. నివేదిక ప్రకారం జనవరి 2026 నాటికి భారత్ వద్ద సుమారు 190 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య స్వల్పంగా పెరిగినట్లు పేర్కొన్నారు. మరోవైపు చైనా అణ్వాయుధ నిల్వలను మరింత వేగంగా విస్తరించుకుంటోంది. ప్రస్తుతం ఆ దేశం వద్ద సుమారు 620 అణు వార్‌హెడ్లు ఉన్నట్లు అంచనా. గత ఏడాది ఈ సంఖ్య 600 మాత్రమే ఉండగా, ఏడాది వ్యవధిలోనే మరో ఇరవై ఆయుధాలు పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. భారత్ తన వైమానిక దళ యుద్ధ విమానాలు, భూమి నుంచి ప్రయోగించే క్షిపణులు, అణ్వాయుధ సామర్థ్యం కలిగిన జలాంతర్గాముల ద్వారా అణు నిరోధక శక్తిని మరింత బలోపేతం చేస్తున్నట్లు నివేదిక తెలిపింది. ఇప్పటికే ఉన్న ఆయుధ వ్యవస్థలతో పాటు భవిష్యత్ అవసరాల కోసం అదనపు వార్‌హెడ్ల తయారీ కూడా కొనసాగుతున్నట్లు పేర్కొంది. ముఖ్యంగా దీర్ఘశ్రేణి క్షిపణి వ్యవస్థల అభివృద్ధిపై భారత్ ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించింది. చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, పాకిస్థాన్‌తో కొనసాగుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో పెట్టుకొని భారత్ తన వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. అణ్వాయుధాలను మోసుకెళ్లగల క్షిపణులు, జలాంతర్గాముల సామర్థ్యాలను పెంచడం ద్వారా బలమైన నిరోధక శక్తిని కొనసాగించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇక పాకిస్థాన్ విషయానికి వస్తే జనవరి 2026 నాటికి ఆ దేశం వద్ద సుమారు 170 అణు వార్‌హెడ్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం అణ్వాయుధాల సంఖ్యలో పెద్ద మార్పు కనిపించకపోయినా, భవిష్యత్తులో తన అణు సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా పాకిస్థాన్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. భూమి, వైమానిక రంగాల్లో ఇప్పటికే సామర్థ్యం కలిగిన పాకిస్థాన్, సముద్ర ఆధారిత అణు నిరోధక శక్తిని కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించింది.



ప్రపంచవ్యాప్తంగా జనవరి 2026 నాటికి మొత్తం 12,187 అణ్వాయుధాలు ఉన్నట్లు నివేదిక అంచనా వేసింది. వీటిలో 9,745 ఆయుధాలు సైనిక నిల్వల్లో ఉండగా, 4,012 ఆయుధాలు క్షిపణులు, యుద్ధ విమానాల్లో మోహరించిన స్థితిలో ఉన్నట్లు వెల్లడించింది. రష్యా, అమెరికా దేశాలు అత్యధిక సంఖ్యలో అణ్వాయుధాలను అత్యవసర సిద్ధస్థితిలో ఉంచినట్లు నివేదిక తెలిపింది. అదే సమయంలో భారత్, చైనా దేశాలు కూడా తమ అణు సామర్థ్యాన్ని మరింత అప్రమత్త స్థాయిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఈ పరిణామాలు ప్రపంచ భద్రతా వాతావరణంపై కొత్త ఆందోళనలకు దారితీస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పోలీసు శాఖలో సమన్వయానికి కొత్త ఊపు


మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, జూన్ 8 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర పోలీసు శాఖలో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర పోలీసు శాఖాధిపతి సి.వి. ఆనంద్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీనియర్ అధికారులు, వివిధ విభాగాల అధిపతులు విధానాలు, కార్యక్రమాలు, శాఖల మధ్య సమన్వయ అంశాలపై చర్చించేందుకు నిర్వహించే "స్టాఫ్ అధికారుల సమావేశం"ను పునరుద్ధరించారు. కొంతకాలంగా ఈ సమావేశాలు నిలిచిపోవడంతో శాఖల మధ్య సమన్వయంలో లోపాలు కనిపిస్తున్నాయని అధికారులు భావించారు. పునరుద్ధరించిన తొలి సమావేశంలో పలు కీలక అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. విదేశీ గృహ కార్మికుల వివరాలను క్రమబద్ధంగా నిర్వహించే డేటాబేస్ ఏర్పాటు, పర్యవేక్షణ, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. అలాగే నేరాలు, కేసుల నిర్వహణ వ్యవస్థను ఆధునికీకరించే చర్యలపై కూడా సమీక్ష నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత పోలీసింగ్‌కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. కృత్రిమ మేధస్సు, డ్రోన్లు, సమాచార విశ్లేషణ వ్యవస్థల వినియోగాన్ని విస్తరించి నేరాల నియంత్రణ, దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచే అంశాలపై చర్చించారు. ఆధునిక సాంకేతికత ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. త్వరలో ఏర్పాటు కానున్న ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత విభాగానికి సంబంధించిన పరిపాలనా నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు. కొత్త విభాగాల ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని అధికారులు అభిప్రాయపడ్డారు. మహిళా పోలీసు సిబ్బంది సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగుదలపై కూడా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. మహిళా సదస్సులో వచ్చిన సిఫార్సులను అమలు చేసి, మహిళా పోలీసులకు మెరుగైన అవకాశాలు, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సి.వి. ఆనంద్ సూచించారు. అదేవిధంగా పోలీసు సంఘాల ఎన్నికలు, సిబ్బంది, వాహనాల తనిఖీలు, సంక్షేమ నిధుల లెక్కల పరిశీలన, నాలుగు పోలీసు కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. శాఖలో సమర్థవంతమైన పరిపాలన, సమన్వయం కోసం ఇటువంటి సమావేశాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.




# విశాఖ ప్రమాదంపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి

మెదటి పేజీ తరువాయి



అమరావతి, జూన్ 8 (మనప్రజాప్రతినిధి): విశాఖ ఉక్కు కర్మాగారంలో సోమవారం జరిగిన ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయపడడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రమాద తీవ్రత, సహాయక చర్యల పురోగతి, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కర్మాగారాల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రమాద ప్రభావిత ప్రాంతంలో పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ఈ విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతి కలిగించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం

మెదటి పేజీ తరువాయి




ములుగు, జూన్8 (మన ప్రజాప్రతినిధి): పాఠశాలలు, వసతి గృహాల పునఃప్రారంభానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి సౌకర్యాలు అందించడంతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావుతో కలిసి పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాలు, వసతి గృహాల పునఃప్రారంభ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి దూరవాణి ద్వారా సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. తరగతి గదులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, విద్యుత్ వ్యవస్థ, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పోషకాహార ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కూడా సూచించారు. గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని చెప్పారు. చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్న మంత్రి సీతక్క, వారికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన జీవన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పాఠశాలలు, వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# తృణమూల్‌కు భారీ షాక్

మెదటి పేజీ తరువాయి



ముగింపు పలికారు. ఈ ఫలితాల తర్వాత పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతల సంఖ్య పెరుగుతున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అనేక మంది ప్రజాప్రతినిధులు భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. పార్టీలో సుమారు అరవై మంది శాసనసభ్యులు, ఇరవై మంది పార్లమెంట్ సభ్యులు అసంతృప్తితో ఉన్నారనే ఊహాగానాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అధికారికంగా ఎవరూ దీనిపై స్పందించకపోయినా, సుఖేందు శేఖర్ రే రాజీనామా ఈ ప్రచారాలకు మరింత బలం చేకూర్చింది. రాబోయే రోజుల్లో మరికొంత మంది నాయకులు కూడా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇండియా కూటమి సమావేశాల కోసం మమతా బెనర్జీ ఢిల్లీలో ఉన్న సమయంలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల ఓటమి అనంతరం పార్టీని తిరిగి బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో కీలక నేత పార్టీని వీడటం తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి దెబ్బగా మారింది. ఈ పరిణామాల ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి మార్పులు తీసుకువస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బాలూర్‌ఘాట్ విమానాశ్రయానికి ఊతం

మెదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, జూన్ 8 (మనప్రజాప్రతినిధి): పశ్చిమ బెంగాల్‌లోని బాలూర్‌ఘాట్ విమానాశ్రయం అభివృద్ధి, త్వరితగతిన కార్యకలాపాల ప్రారంభంపై కీలక చర్చలు జరిగాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపును కేంద్ర విద్య, ఈశాన్యం ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ కలిసి విమానాశ్రయానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విమానాశ్రయాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని రామ్ మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. బాలూర్‌ఘాట్ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభమైతే ఉత్తర బెంగాల్ ప్రాంతానికి వైమానిక అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ విమానాశ్రయం ప్రాంతీయ రవాణా రంగానికి కొత్త ఊపునివ్వనుంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు వ్యాపార, పర్యాటక రంగాల అభివృద్ధికి కూడా ఇది దోహద పడనుంది. సమావేశంలో ఉత్తర బెంగాల్ ప్రాంతంలో వైమానిక సేవల విస్తరణ అవసరంపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. విమానాశ్రయం ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో కొత్త పెట్టుబడులు కూడా ఆకర్షితమయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొత్త అభివృద్ధి మార్గాలను సృష్టించేందుకు కృషి చేస్తోందని రామ్ మోహన్ నాయుడు తెలిపారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రాంతీయ సమతుల అభివృద్ధి లక్ష్యంగా రవాణా రంగంలో భారీ పెట్టుబడులు పెట్టుతున్నట్లు పేర్కొన్నారు. విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా చిన్న, మధ్య తరహా పట్టణాలను జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని అధికారులు తెలిపారు. బాలూర్‌ఘాట్ విమానాశ్రయం కూడా అదే దిశగా కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తర బెంగాల్ ప్రాంత ప్రజలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభమయ్యే దిశగా అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. దీంతో బాలూర్‌ఘాట్ విమానాశ్రయం త్వరలోనే పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభించే అవకాశాలపై ఆశాభావం వ్యక్తమవుతోంది.



# పోలీస్ గ్రీవెన్స్ డే....






మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంబాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్..సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు.చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బండ నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం



మనప్రజాప్రతినిధి దినపత్రిక, బచ్చన్నపేట, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం, బండ నాగారం గ్రామంలో లబ్ధిదారునికి మంజూరైన ఇందిరమ్మ ఇంటిని సోమవారం రోజున బచ్చన్నపేట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఇజ్జగిరి రాములు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పథకం అమల వుతోంది.ఈ సందర్భంగా బండనాగారం గ్రామ సర్పంచ్,మాట్లాడుతూ,అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం..



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్.సోమవారం రోజు సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపినారు.

# చుంచనకోట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ సమావేశం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఈరోజు సిద్దిపేట జిల్లా చుంచునకోట గ్రామంలో సర్పంచ్ గొర్రె శ్రీనివాస్,అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేసుకొని వర్షాకాల సన్నదత,సురక్షిత త్రాగునిరు, వనమ హోత్సవం అంశాలపై చర్చించడం జరిగింది.గ్రామ సభలో ఇటీవల పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ తో ఉత్తిర్నులైనటు వంటి విద్యార్థులకు పండుగ రిత్విక్,ఇమ్మడి అనూష.పొన్నబోయిన జశ్వంతి ను సన్మాణించడం జరిగింది.ఇటీవల జనరల్ ట్రాన్సఫర్ లో బదిలీ అయి వేరే గ్రామానికి వెళ్తున్నటువంటి ఎర్రవల్లి రాజు కి గ్రామ పాలకవర్గం మరియు ప్రజలు మెమెంటో శాలువలతో ఘనంగా సత్కరించుకుకోవడం జరిగింది.అలాగే నూతనంగా చుంచునకోట, పంచాయతీ కార్యదర్శిగా వచ్చిన రాగుల రాంబాబుని చిరు సత్కారంతో ఆహ్వానించడం జరిగింది.అలాగే నూతనంగా వచ్చిన అగ్రికల్చర్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ (రూజూా) ఎస్.శ్రావ్య ని ఆహ్వానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్,ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య,వార్డ్ సభ్యులు,హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ల ఉపాధ్యాయులు,ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు అందరూ పాల్గొని గ్రామ సభ ని విజయవంతం చేయడం జరిగింది.

# ఉద్యోగం,ఉపాధి కల్పించలేని ఈ ప్రభుత్వాలకు పాలించే హక్కు లేదు

- ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ శాశ్వత నియామకాల కోసం ఉద్యమిస్తాం
- ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజవాణిలో కలెక్టర్ కు వినతి



సూర్యాపేట(మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తేజస్విని నందలాల్ కు వినతిపత్రం అందజేశారు. అఖిల భారత యువజన సమాఖ్య మద్దతుగా మీాజ నెల్లికంటి సత్యం గారు, సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొని మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి శ్రీకాంత్. మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు నిరుద్యోగ యువత వయోపరిమితి దాటిపోతూ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొందన్నారు .అయినప్పటికీ ప్రభుత్వం ఖాళీలపై పూర్తి వివరాలు వెల్లడించకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉద్యోగ భద్రతను దూరం చేస్తున్నారన్నారు. ఇది నిరుద్యోగ యువత పట్ల అన్యాయం మాత్రమే కాకుండా ప్రజా సేవల నాణ్యతను కూడా దెబ్బతీస్తోందన్నారు. ప్రభుత్వ విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటం, మౌలిక వసతుల కొరత, నిధుల లోపం కారణంగా ప్రభుత్వ విద్య బలహీనపడుతోందన్నారు . ఇదే సమయంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని, ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంలో విఫలమవుతోం దన్నారు.రాష్ట్రంలోని అన్ని శాఖల ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి శాశ్వత నియామకాలు చేపట్టాలని, టీజీపీఎస్సీ ద్వారా వార్షిక నియామక క్యాలెండర్ ప్రకటించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరిక భరత్, బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఈనెల 10న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాకు వ్య. కా. సం మద్దతు...




సూర్యాపేట :(మన ప్రజా ప్రతి నిధి దినపత్రిక )అధిక ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతునిస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాంపాటి వెంకటయ్య తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కేవలం మూడు నెలల వ్యవధిలో డోమెస్టిక్ సిలిండర్ 89 రూపాయల ధర పెరిగిందని, కమర్షియల్ సిలిండర్ ధర 2000 రూపాయల వరకు పెరిగిందని పెట్రోల్ లీటరుకు పది రూపాయలు డీజిల్ లీటర్లకు పది రూపాయలు పెంచి సామాన్య మానవులు బ్రతుకు చిద్రం చేసిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్యక వాదులు తీవ్రంగా ఖండించాలని, రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్ కు కేవలం 72 రూపాయలు మాత్రమే మద్దతు ధరపెంచి రైతులు వాడే ఎరువులపై బస్తా ఒక్కింటికి 700 నుంచి 1000 రూపాయలు పెంచడం చూస్తుంటే వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు అనేక కుట్రలు పన్నుతోందని రోజుకు రెండుసార్లు ఉపాధి పనిలో పాల్గొనాల్సిన రావడం రోజుకు రెండుసార్లు ఫోటో దిగాల్సి రావడం చూస్తుంటే పథకాలు ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సర్వసిద్ధంగా ఉన్నదని అర్థమవుతుందని అన్నారు కాక్రోచ్ జనతా పార్టీకి వస్తున్న స్పందన చూస్తుంటే క్షేత్రస్థాయిలో బిజెపి ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉన్నదో అర్థమవుతుందని నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ విషయంలో ప్రభుత్వ అనుసరించిన విధానాన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది యువకులు బిజెపి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకోరుతూ ఇటీవల జంతర్ మంతర్ వద్ద జరిగినధర్నా లో సీపీఐ అనుబంధ సంఘాలైన మహిళా సమాఖ్య యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్యలు పాల్గొన్నాయని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రజా సంఘాలుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు

# ఆకునూరు గ్రామంలో బడిబాట కార్యక్రమం

-గవర్నమెంట్ స్కూల్లో చదివితే పిల్లల భవిష్యత్తు బాగుంటుంది
-జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. ఆకునూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అందె నానిబాబు పాఠశాల యాజమాన్యంతో కలిసి గ్రామంలోని ఒకటవ, రెండవ,వార్డుల్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా అందె నానిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, స్వచ్ఛమైన వాతావరణం,క్రీడా సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా ఉత్తమ విద్యను అందిస్తోందని తెలిపారు.జడ్పీహెచ్ఎస్ ఆకునూరు పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వ విద్యా సేవలను సద్వినియోగం చేసుకోవాలని అందె నానిబాబు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు రవీందర్, శ్రీశైలం,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మర్మాముల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా

# గ్రామసభ కార్యక్రమం



మనప్రజాప్రతినిధిదినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గంప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మర్మాముల గ్రామంలో సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్,అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది.గ్రామసభ ఎజెండాలో భాగంగా పారిశుధ్యం,తడి పొడి చెత్త వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.రైతులకు కూడా పంట మార్పిడి చేసుకొని పామాయిల్, మునగ వంటి తోటలను ఏర్పాటు చేసుకోవాలని మరియు సన్న రకాల వరి పంటను కూడా సాగు చేయాలని అవగాహన కల్పించడం జరిగింది.ప్రత్యేక ఓటర్ జాబితా ఎస్ ఐ ఆర్ లో భాగంగా డబల్ ఓటర్స్ గా నమోదైన వారు స్వచ్ఛందంగా ఒకచోట మాత్రమే ఓటర్లు గా నమోదు చేసుకోవాలని సర్పంచ్, తెలియజేశారు.నిటిపారుదల గురించి గ్రామంలోని కుంటలు అన్నిటిని కొలిపించి హద్దులు నిర్ణయించి ఆ కుంటల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులను కేటాయిం చవలసిందిగా ఇరిగేషన్ శాఖ వారిని కోరడం జరిగింది.అలాగే వర్షాకాలంలో అధిక వర్షాలు వస్తే నూకల వారి భావి వద్ద గల రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కొరకు మరియు గ్రామ కరెంటు సబ్ స్టేషన్ వద్ద నీరు నిల్వ ఉండకుండా బ్రిడ్జి నిర్మాణం ఈ రెండు ప్రతిపాదనలను పి ఆర్ ఏఈ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రామకృష్ణ,ఇరిగేషన్ ఏఈ సతీష్,పి ఆర్ ఏఈ,పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బంది,రేషన్ డీలర్, మహిళాసంఘాల సిఏలు,వివోలు,ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వయోభారంతో కన్నుమూసిన... విశ్రాంత ఉద్యోగికి అశ్రునివాళి




నేరేడుచర్ల (మన ప్రజాపతినిధి దినపత్రిక )సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో వయోభారంతో కన్నుమూసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు చావా వీరభద్రరావు సార్ పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బత్తిని శ్రీనివాస గౌడ్ తదితరులు

# ఘనంగా దుర్గాభవాని, బోనాలు,ఉత్సవాలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 08: చేగుంట మండల్ చందాయిపేట్ గ్రామంలో దుర్గ భవానిఅమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మ వారి దేవాలయం కు తరలివచ్చి బోనాలు సమర్పించారు, అమ్మవారికి ఆకర్షణీయమైన బోనాలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో పాటు, బోనాలను అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తొట్టెల ఫలహారపు బండ్లు ఊరేగింపుపెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు చేగుంట మండల చందాయపెట్ గ్రామంలో వెలిసిన శ్రీ దుర్గా భవాని అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దేవాలయం తరలివచ్చి బోనాల సమర్పించారు, అమ్మవార్లకు ఆకర్షణమైన బోనాలు శివసత్తున పూనకాలు పోతరాజుల విన్యాసులతో బోనాలను అమ్మవారికి సమర్పించారు, దీంతో శ్రీ దుర్గా భవాని అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు, ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, దుర్గ భవాని ఆలయానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు, దీంతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది, ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం క్యూ లైన్లు ఏర్పాటు చేశారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, ఎస్ ఐ 2, బిక్య నాయక్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# నీటి చుక్కను నిలిపుదాం...పచ్చదనాన్ని పెంచుదాం

## జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, జూన్ 08 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేగుంట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన అదనపు కలెక్టర్ ని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్, ఇ-వ్యర్థాల వల్ల పర్యావరణానికి జరుగుతున్న ముప్పును వివరిస్తూ, వర్షపు చుక్కలను భూమిలోకి ఇంకించేలా ప్రతి ఇంటా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, కొత్త ఇళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడే మొక్కలు నాటాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలోనే పర్యావరణ రక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు "బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నేరం" అనే గ్రామ పంచాయతీ గోడపత్రికను (పోస్టర్‌ను) అదనపు కలెక్టర్ నగేష్, సర్పంచ్ స్రవంతి సతీష్, అధికారులతో కలిసి ఉమ్మడిగా విడుదల చేశారు. ఈ సభలో సర్పంచ్ స్రవంతి సతీష్ మాట్లాడుతూ, మానవ మనుగడకు పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిస్తూనే, గ్రామంలో పన్నుల వసూళ్లు, ఇతర పనుల నిర్వహణ కొరకు "బిల్ కలెక్టర్లు" లేరని, ఆ కొరతను త్వరగా తీర్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ఘన వ్యర్థాల నిర్వహణ 2026 నూతన విధి విధానాలను అనుసరించి గృహ స్థాయిలో తడి (ఆకుపచ్చ), పొడి (నీలం), హానికర (నలుపు), మరియు శానిటరీ (ఎరుపు) అని 4 రకాల బకెట్లలో వ్యర్థాలను ఎలా వేరు చేయాలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామస్తులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. వర్షాకాలం సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఓటర్ల జాబితా సవరణ, బడిబాట వంటి 9 కీలక అంశాలపై మాట్లాడినారు. ఈ సభలో.. ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంఈఓ నీరజ, ఏవో హరిప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ లు, ఏ ఎన్ ఎమ్ లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చుతామని ఉమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు.




# ఇందిరా పార్క్ వద్ద తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభ



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గ్రేటర్ హైదరాబాద్ కమీటి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న తాపీ మేస్త్రీల ఆత్మ గౌరవ సభకు జవహర్ నగర్ భవన నిర్మాణ సంఘం మరియు కాంట్రాక్టర్స్ కార్మికులు అధిక సంఖ్యలో బస్ ల పైన బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యడా వెంకటేష్, అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య , ప్రధాన కార్య దర్శి బూడిద వెంకటేష్ , ఉపాధ్యక్షులు మరాఠి బాబు, ఏఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు ఎర్రెల్లి మల్లేష్ , కోశాధికారి కోట్ల చెన్నా రెడ్డి, సలహా దారులు రమణ రెడ్డి, కొయ్యడా ఐలయ్య ,మాధవ్, సాదుల్ల మధు కుర్మ,వెంకటేష్, యాదగిరి,మహేష్ , శ్రీను, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# కాప్రా తహసిల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన విటల్ నాయక్



మనప్రజాప్రతినిధితెలుగు దినపత్రిక మేడ్చల్:కాప్రా మండల నూతన తహసీల్దార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, ప్రవీణ్, రామ్ రెడ్డి, సోమయ్య పాల్గొని పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కరుడుగట్టిన నేరస్థుడు హతం

అయోధ్య, జూన్ 8 (మనప్రజాప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక చర్యలో కరుడుగట్టిన నేరస్థుడు భాను ప్రతాప్ సింగ్ అలియాస్ బబ్లూ హతమయ్యాడు. సోమవారం ఉదయం అయోధ్య పరిధిలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు పోలీసు సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. తీవ్ర నేరాల కేసుల్లో నిందితుడిగా ఉన్న బబ్లూను పట్టుకునేందుకు పోలీసులు, ప్రత్యేక కార్యాచరణ దళం సంయుక్తంగా చేపట్టిన చర్యలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గోరఖ్‌పూర్ ప్రాంతంలోని బిక్నిపూర్ గ్రామానికి చెందిన భాను ప్రతాప్ సింగ్‌పై రాష్ట్రంలోని పలు జిల్లాల్లో దాదాపు నలభై కేసులు నమోదై ఉన్నాయి. హత్యలు, దోపిడీలు, బెదిరింపులు వంటి అనేక నేరాల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతడిని పట్టుకునేందుకు ప్రభుత్వం రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని కూడా ప్రకటించింది. చాలా కాలంగా పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఇటీవల భాను ప్రతాప్ సింగ్ ఉన్న ప్రాంతంపై ప్రత్యేక కార్యాచరణ దళానికి విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పోలీసులు సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి అతడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే పరిస్థితిని గమనించిన నిందితుడు పోలీసులపై కాల్పులు జరిపినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పోలీసులు కూడా